www.aksharadarbar.com
గురువారం 13, జూన్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :112 | పేజీలు : 05 | వెల : 05

ఎస్సై సస్పెన్షన్

- బీమా సొమ్ము కోసం కేసు దర్యాప్తులో అవకతవకల ఫలితం
- మల్టీ జోన్-1 ఐజీ రంగనాథ్ ఉత్తర్వులు

02

- ఆయా జిల్లాలో ఇద్దరు ముగ్గురు జిల్లా స్థాయి రెప్రజెంటేటివ్స్
- హెల్ప్ కోసం ఒకరిద్దరికి సంబంధిత అధికారులతో మాట్లాడే వర్క్
- ప్రత్యేకంగా ఒకరికి మీడియా బాధ్యతలు
- రేషన్ బియ్యంతో బయలుదేరిన వాహనం వీరన్న డంప్ నకు చేర్చడమే ప్రతినిధుల టార్గెట్
- వాహనాన్ని ఎవరైనా ఆపితే వెంటనే రంగంలోకి ప్రతినిధులు
- అవగాహనతో రహదారులపై, చెక్ పోస్టుల వద్ద రైట్ చెబుతున్న అధికారులు

రమేశ్ శ్రవణ్

వీరన్న నెట్ వర్క్‌లో జిల్లా బాధ్యులు
పీడీఎస్ రైస్ అక్రమ దందా సజావుగా సాగేందుకు జిల్లా వారీగా ప్రతినిధులు రెప్రజెంటేటివ్స్

02

రెండు రాష్ట్రాల సరిహద్దులో కాళేశ్వరం సమీపాన మహారాష్ట్ర బార్డర్ కేంద్రంగా పెద్ద మొత్తంలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (పీడీఎస్) రైస్ అక్రమ వ్యాపారం చేస్తున్న పీడీఎస్ వీరన్న తన సామ్రాజ్యంలో దందా సజావుగా సాగేందుకు తెలంగాణలోని పలు జిల్లాల్లో ప్రతినిధులను నియమించారు. ప్రతి జిల్లాలో ఇద్దరు ముగ్గురు ప్రతినిధులకు ఈ బాధ్యతలు అప్పగించారు. వీరిలో ఒకరిద్దరు సంబంధిత ప్రభుత్వ శాఖల్లోని అధికారులు, సిబ్బందిని మేనేజ్ చేస్తుండగా, ఒకరు మీడియాను చూసుకుంటున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలో ఈ ప్రతినిధులు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పీడీఎస్ రైస్ అక్రమ వ్యాపారం విజయవంతంగా సాగేందుకు అన్నీ తామై వ్యవహరిస్తున్నారు. వెరసి వీరన్న సామ్రాజ్యంలో ఆయన ప్రతినిధులు పీడీఎస్ రైస్ ఆక్రమ దందాను విజయవంతంగా సాగిస్తున్నారు. - అక్షర దర్బార్, నిఘా విభాగం

నిషేధిత పొగాకు ఉత్పత్తులపై నజర్

- అమ్మకాలపై టాస్క్ ఫోర్స్ దాడి
- రూ.1.77 లక్షల ఉత్పత్తులు స్వాధీనం
- విక్రయాలపై ముందే 'అక్షర దర్బార్'లో వరస కథనాలు

04

నిషేధిత పొగాకు ఉత్పత్తులపై వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దృష్టి సారించారు. తాజాగా కొరడా ఝులిపిస్తున్నారు. గురువారం హనుమకొండలో కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి డబ్బాల వద్దగల గోవిందుల విష్ణు కిరాణంలో కేయూసీ పోలీసులతో కలిసి నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై దాడి జరిపారు. దుకాణ యజమాని అక్రమంగా నిల్వ చేసిన రూ.1,77,920 విలువగల నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీన పరుచుకున్నారు. హసన్ పర్తి మండలం సీతానాగారం గ్రామానికి చెందిన ఈ నిందితుడు విష్ణును విచారణ కోసం కేయూసీ పోలీసులకు అప్పగించారు.
- అక్షర దర్బార్, హనుమకొండ

బడ్జెట్ పై ఆర్థికశాఖ కసరత్తు

18 నుంచి శాఖల వారీగా బడ్జెట్ సన్నాహక సమావేశాలు

పూర్తిస్థాయి బడ్జెట్ తయారీకోసం వచ్చే మంగళవారం నుంచి సన్నాహక సమావేశాలు జరగనున్నాయి. ఈనెల 18 నుంచి శాఖలవారీగా బడ్జెట్ సన్నాహక సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. అన్ని శాఖల మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలతో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భేటీ కానున్నారు. ఆయాశాఖల పరిధిలోని పథకాల వ్యయానికి సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించి పద్దులను సిద్ధం చేయనున్నారు. ఇటీవలి ప్రభుత్వ ప్రకటనలను దృష్టిలో ఉంచుకొని కొత్త పథకాలకయ్యే ఖర్చు వివరాలను ప్రత్యేకంగా రూపొందించాలని ఆర్థికశాఖ స్పష్టం చేసింది.
— అక్షర దర్బార్, హైదరాబాద్

03

ప్రెస్ క్లబ్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

03

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

- పీడీఎస్ రైస్ అక్రమ దందా సజావుగా సాగేందుకు జిల్లా వారీగా ప్రతినిధులు రెప్రజెంటేటివ్స్
- ఆయా జిల్లాలో ఇద్దరు ముగ్గురు జిల్లా స్థాయి రెప్రజెంటేటివ్స్
- హెల్ప్ కోసం ఒకరిద్దరికి సంబంధిత అధికారులతో మాట్లాడే వర్క్
- ప్రత్యేకంగా ఒకరికి మీడియా బాధ్యతలు
- రేషన్ బియ్యంతో బయలుదేరిన వాహనం వీరన్న డంప్ నకు చేర్చడమే ప్రతినిధుల టార్గెట్
- వాహనాన్ని ఎవరైనా ఆపితే వెంటనే రంగంలోకి ప్రతినిధులు
- అవగాహనతో రహదారులపై, చెక్ పోస్టుల వద్ద రైట్ చెబుతున్న అధికారులు

వీరన్న నెట్ వర్క్ లో రమేష్ శ్రవణ్ జిల్లా బాధ్యులు

అక్షర దర్బార్, నిఘా విభాగం:

రెండు రాష్ట్రాల సరిహద్దులో కాళేశ్వరం సమీపాన మహారాష్ట్ర బార్డర్ కేంద్రంగా పెద్ద మొత్తంలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (పీడీఎస్) రైస్ అక్రమ వ్యాపారం చేస్తున్న పీడీఎస్@వీరన్న తన సామ్రాజ్యంలో దందా సజావుగా సాగేందుకు తెలంగాణలోని పలు జిల్లాల్లో ప్రతినిధులను నియమించారు. ప్రతి జిల్లాలో ఇద్దరు ముగ్గురు ప్రతినిధులకు ఈ బాధ్యతలు అప్పగించారు. వీరిలో ఒకరిద్దరు సంబంధిత ప్రభుత్వ శాఖల్లోని అధికారులు, సిబ్బందిని మేనేజ్ చేస్తుండగా, ఒకరు మీడియాను చూసుకుంటున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలో ఈ ప్రతినిధులు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పీడీఎస్ రైస్ అక్రమ వ్యాపారం విజయవంతంగా సాగేందుకు అన్నీ తామై వ్యవహరిస్తున్నారు. పీడీఎస్ రైస్ కు సంబంధించిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ముందుగానే మాట్లాడుతున్నారు. గ్రామస్థాయిలో పీడీఎస్ రైస్ ను సేకరించి వాటిని ఆటోల ద్వారా క్షేత్రస్థాయిలో ఒకచోటకు చేర్చటం, అక్కడి నుంచి వ్యాన్ల ద్వారా ఆ బియ్యం నిల్వలను తమ జిల్లా దాటించే వరకు అడుగడుగున తమకు సహకరించాలని కోరుతున్నారు. అవగాహన ప్రకారం ముందుకు వెళ్తున్నారు. పీడీఎస్ రైస్ నిలువలతో వీరన్న డంప్ నకు బయలుదేరిన ఏదేని వాహనాన్ని సంబంధిత శాఖకు చెందిన అధికారి ఎవరైనా తమ సిబ్బందితో కలిసి మార్గమధ్యంలో తమ జిల్లాలో ఆపితే వెంటనే ప్రతినిధులు రంగంలోకి దిగుతున్నారు. ఆ వాహనం ముందు పైలట్ డ్యూటీ చేసే వ్యక్తులు అందించే సమాచారంతో వాహనం ఆపిన అధికారి లేదా సదరు అధికారి శాఖలోని పై అధికారి లైన్ లోకి వెళ్తున్నారు. ఫోన్ ద్వారా మాట్లాడి అవగాహనతో పట్టుబడిన వాహనాన్ని విడిపించి సేఫ్ గా స్టేట్ బార్డర్ లోని వీరన్న డంప్ నకు చేర్చేలా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో తమతో అవగాహన కుదుర్చుకోని స్థానికేతర అధికారుల్లో ఎవరైనా పీడీఎస్ రైస్ నిలువల వాహనాన్ని పట్టుకున్నపుడు మాత్రం తప్పుకుంటున్నారు. ఇలాంటి సందర్భంలో అప్పుడప్పుడు పాయింట్ పై పర్సెంట్ పీడీఎస్ రైస్ కేసులు నమోదు అవుతున్నట్లు సమాచారం. అంతేగాని ప్రతి నెలలో సుమారు ఇరవై రోజులకు పైగా పీడీఎస్ రైస్ నిలువలతో వివిధ జిల్లాల నుంచి ఆటంకం లేకుండా వందలాది వాహనాలు రయిర యిమంటూ వీరన్న డంప్ నకు చేరుతున్నాయి. రహదారులపై వాహన తనిఖీలు నిర్వహించే అధికారులతో పాటు సరిహద్దులో ఉండే చెక్ పోస్టుల్లోని అధికారులు, సిబ్బంది సైతం ఈ పీడీఎస్ రైస్ అక్రమ రవాణా వాహనాలకు రైట్ చెప్పుడటం పరిస్థితికి అద్దం పడుతుంది. వెరసి వీరన్న సామ్రాజ్యంలో ఆయన ప్రతినిధులు పీడీఎస్ రైస్ అక్రమ దందాను విజయవంతంగా సాగిస్తున్నారు.

మార్కెట్ రేటును బట్టి

పీడీఎస్ వీరన్న నెట్ వర్క్ లో రేషన్ బియ్యం అక్రమ దందా చేస్తున్న వ్యాపారులు గ్రామాలు, పట్టణాల్లోని తమ ఏజెంట్ల ద్వారా పీడీఎస్ రైస్ ను సేకరిస్తున్నారు. ప్రతి నెలలో మొదటి వారంలో మొదలయ్యే ఈ రేషన్ బియ్యం సేకరణ మూడో వారం ముగిసే వరకు కొనసాగుతుంది. క్షేత్రస్థాయిలో ఏజెంట్లు కిలో రూ.8 నుంచి రూ.10 చొప్పున వెచ్చించి రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు. నేరుగా వ్యాపారులు కొన్ని సందర్భాల్లో రేషన్ బియ్యాన్ని కిలో రూ.12 చొప్పున సైతం చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. అవగాహన ప్రకారం తాము సొంతంగా సమకూర్చుకున్న వాహనాల ద్వారా కాళేశ్వరం సమీపంలో వీరన్న నిర్వహిస్తున్న డంప్ నకు తరలిస్తున్నారు. ఈ వ్యాపారులకు వీరన్న మార్కెట్ రేటును బట్టి కిలో లెక్కన పేమెంట్ చేస్తున్నట్లు తెలిసింది. ఉదాహరణకు మార్కెట్ లో కిలో బియ్యం ధర రూ.25 పలికితే ఆ సమయంలో తనకు రేషన్ బియ్యాన్ని ఇచ్చిన వ్యాపారులకు కిలోకు రూ.20 నుంచి రూ.21 చొప్పున చెల్లింపులు జరుగుతున్నట్లు తెలిసింది. మార్కెట్ లో అదే కిలో ధర పెరిగితే తనకు రేషన్ బియ్యం ఇచ్చే వ్యాపారులకు కూడా కిలో రేటు పెంచుతున్నట్లు సమాచారం.

ఈ పద్ధతిన మహబూబాబాద్, వరంగల్, జనగామ, సిద్దిపేట, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి, మంచిర్యాల తదితర జిల్లాల నుంచి వ్యాపారులు పీడీఎస్ రైస్ ను వీరన్న డంప్ నకు చేరుస్తున్నట్లు సమాచారం. ఆయా మండలం పట్టణంలోని ఒక్కో వ్యాపారి ప్రతినెల సుమారు 10 నుంచి 25కుపైగా వ్యాన్ల ద్వారా పీడీఎస్ రైసును అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిసింది. ఒక్కో వ్యాన్ ద్వారా దాదాపు 150 నుంచి 200 క్వింటాళ్ల వరకు రేషన్ బియ్యం నిల్వలను అక్రమంగా వీరన్న డంప్ నకు చేరుతుండటం గమనార్హం. ఇలా ఒక్కో వ్యాన్ ద్వారా పీడీఎస్ రైస్ ను అక్రమంగా రవాణా చేస్తున్న వ్యాపారులు ఒక్కో వ్యాన్ ద్వారా ఖర్చులన్నీ పోగా రూ.1.20 లక్షలకు పైగా లాభం గడిస్తున్నట్లు సమాచారం. ఒక్కో వ్యాన్ ద్వారా అక్రమంగా తరలించే రేషన్ బియ్యం నిలువలకు రూ.2 లక్షలు వెచ్చిస్తే రూ.2 లక్షకు పైగా లాభం వస్తుండటం వల్ల ఈ అక్రమ దందాలో వ్యాపారుల సంఖ్య, వీరన్న నెట్ వర్క్ రోజురోజుకి విస్తరిస్తుంది.

ఆ ఇద్దరే అంతా..

తన పీడీఎస్ రైస్ అక్రమ దందా సక్సెస్ గా నడిచేందుకు జిల్లా వారీగా వీరన్న సెలెక్ట్ చేసుకున్న జిల్లా స్థాయి బాధ్యులు తమ జిల్లా పరిధిలో అంతా తామే అనే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఉదాహరణకు వీరన్న అక్రమ వ్యాపార కేంద్రాన్ని అనుకొని ఉన్న భూపాలపల్లి జిల్లాలో ఆయన ప్రతినిధులుగా జిల్లా స్థాయిలో ఇద్దరు కొనసాగుతున్నట్లు ప్రచారంలో ఉంది. వీరిలో ఒకరు మంథని రమేష్. రెండో వ్యక్తి శ్రవణ్. ఈ ప్రతినిధుల్లో మంథని రమేష్ ఈ జిల్లాలో తమ నెట్ వర్క్ లోని వ్యాపారుల రేషన్ బియ్యం అక్రమ రవాణా సజావుగా సాగేలా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. పోలీస్, పౌరసరఫరాలు, రెవెన్యూ శాఖతో పాటు సర్కారులోని వివిధ నిఘా విభాగాలకు చెందిన కొందరు అధికారులతో దందా ఆటంకం లేకుండా సాగేందుకు ఆయనే మాట్లాడుతాడని ఇక్కడ టాక్. తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వీరన్న డంప్ నకు రేషన్ బియ్యం నిల్వలతో బయలుదేరే వాహనాలు భూపాలపల్లి జిల్లాలోకి ప్రవేశించిన తర్వాత ఎవరూ ఆపకుండా అన్నీ రమేష్ చూసుకుంటాడని వినికిడి. రేషన్ బియ్యం నిలువలతో వీరన్న డంప్ నకు బయలుదేరిన ఏదేని వాహనాన్ని ఈ జిల్లాలో ఎవరైనా ఆపితే రమేష్ వెంటనే రంగంలోకి దిగి చక్కబెడుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో సంబంధిత శాఖల్లోని కొన్ని వివిధ స్థాయిల పోస్టుల్లో బదిలీలు, నియామకం లోనూ రమేష్ ప్రభావం చూపుతున్నట్లు లోకల్ గా ప్రచారం. ఇక శ్రవణ్ తనదైన శైలిలో మీడియాను చూసుకుంటాడని స్థానికంగా టాక్. పీడీఎస్ రైస్ అక్రమ దందాకు సంబంధించిన వ్యవహారాలేవీ మీడియాలో రాకుండా శ్రవణ్ తన వంతు పాత్రను పోషిస్తున్నట్లు ప్రచారంలో ఉంది. ఈ దందాలో ఇక్కడ అన్నింటికీ ఆయనే సాక్షి భూతమని సమాచారం.

కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి, చిట్యాల, టేకుమట్ల, శాయంపేట మండలాల్లోని మొత్తం 292 మంది లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కల్యాణ లక్ష్మి , షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి తీరుతామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చూస్తామని అన్నారు.

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ఎస్సై సస్పెన్షన్

అక్షర దర్బార్, నిర్మల్ : వాహన భీమా సొమ్ము క్లయిమ్ కోసం కేసు దర్యాప్తులో అవకతవకలకు పాల్పడి యాజమానికి లబ్ధి చేకూర్చేందుకు ప్రయత్నించిన నిర్మల్ రూరల్ ఎస్సై కె. చంద్రమోహన్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీ ఏవీ రంగనాథ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే... నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహన దారుడు కారును ఢీ కొట్టిన సంఘటనలో సదరు ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన గత ఫిబ్రవరి 2న జరిగింది. కానీ, ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన కారుకు సంబంధించిన వాహన బీమా గడువు ముగియడంతో... కారు యజమాని ఫిబ్రవరి 3న కారు బీమా రెన్యూవల్ చేయించాడు. సదరు రోడ్డు ప్రమాదానికి గురైన కారుకు బీమా వర్తింపు వచ్చే విధంగా ఎస్సై చంద్రమోహన్ జరిగిన వాస్తవాలను దాస్తూ కారును ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన సంఘటన ఫిబ్రవరి 6న జరిగినట్లు ఫిబ్రవరి 13న కారు యాజమానికి లబ్ధి చేకూర్చే విధంగా వివిధ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశాడు. ప్రస్తుతం సస్పెండ్ అయిన ఎస్సై గతంలో సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా పనిచేసే సమయంలో జూదా గృహాలను ప్రోత్సహించినట్లు ఆరోపణలు రావడంతో పోలీస్ ఉన్నత అధికారులు మందలించినా ఎస్సైలో ఎలాంటి మార్పు రాలేదు. నిర్మల్ జిల్లా ఎస్పీ ఇచ్చిన నివేదిక ఆధారంగా నిర్మల్ రూరల్ ఎస్సై కె. చంద్రమోహన్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ ఐజీ 1 ఏవీ రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.

కేంద్ర మంత్రులుగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్

బాధ్యతలు స్వీకరించిన కేంద్ర మంత్రులు

అట్టహాసంగా కిషన్ రెడ్డి, బండి సంజయ్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం

అక్షర దర్బార్,ఢిల్లీ: తెలంగాణకు చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కేంద్ర బొగ్గ గనులశాఖ మంత్రిగా సికింద్రాబాద్ ఎంపీ జీ కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కొలుత తెలంగాణ భవన్ చేరుకున్న కిషన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఆ తర్వాత తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం తన కార్యాలయానికి వెళ్లి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కుర్చీలో ఆసీనులై మంత్రిగా తొలి సంతకం చేశారు. కార్యక్రమానికి బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రాజాసింగ్ తోపాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు.

నార్త్ బ్లాక్ లో బండి సంజయ్..

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయంలో ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి హంపి విరూపాక్ష పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి హాజరై ఆశీస్సులు అందించారు. సరిగ్గా11 గంటలకు బాధ్యతలు చేపట్టారు. సహచర మంత్రి నిత్యానంద రాయ్ బండి సంజయ్ కు శుభాకాంక్షలు తెలిపారు. భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేకుండా అత్యంత నిరాడంబరంగా కార్యక్రమం ముగించారు.

బడ్జెట్ పై ఆర్థికశాఖ కసరత్తు

18 నుంచి శాఖలవారీగా బడ్జెట్ సన్నాహక సమావేశాలు

అక్షర దర్బార్, హైదరాబాద్: పూర్తిస్థాయి బడ్జెట్ తయారీ కోసం వచ్చే మంగళవారం నుంచి సన్నాహక సమావేశాలు జరగనున్నాయి. ఈనెల 18 నుంచి శాఖలవారీగా బడ్జెట్ సన్నాహక సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. అన్ని శాఖల మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలతో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క భేటీ కానున్నారు. ఆయాశాఖల పరిధిలోని పథకాల వ్యయానికి సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించి పద్దులను సిద్ధం చేయనున్నారు. ఇటీవలి ప్రభుత్వ ప్రకటనలను దృష్టిలో ఉంచుకొని కొత్త పథకాలకయ్యే ఖర్చు వివరాలను ప్రత్యేకంగా రూపొందించాలని ఆర్థికశాఖ స్పష్టం చేసింది.

ప్రతిపాదనలపై చర్చ..

ఈనెల18న వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల ప్రతిపాదనలపై చర్చించనున్నారు. 21న రెవెన్యూ, గృహనిర్మాణం, ఐఅండ్ పీఆర్, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమం, వైద్య-ఆరోగ్య శాఖలతో సమావేశం నిర్వహించనున్నారు. ఈనెల 22న ఆర్అండ్బీ, సినిమాటోగ్రఫీ, ఐటీ, పరిశ్రమల శాఖపై చర్చించనున్నారు. ఈనెల 26న నీటిపారుదల, పౌరసరఫరాలు, అటవీ, దేవాదాయశాఖలపై సమావేశం నిర్వహించనున్నారు. 27న రవాణా, బీసీ సంక్షేమం, ఎక్సైజ్, పర్యాటకశాఖల ప్రతిపాదనలపై సైతం చర్చించనున్నట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రి వద్దనున్న శాఖలపై..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్ద ఉన్న శాఖలపై ఈనెల 28 నుంచి జూలై 1 వరకు సమావేశాలు జరుగనున్నాయి. 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ఆయాశాఖల పరిధిలోని పథకాల వ్యయ ప్రతిపాదనలను క్షుణ్ణంగా సమీక్షించాలని ఆర్థికశాఖ పేర్కొంది. ప్రభుత్వ ప్రాధాన్యత, ఆయా పథకాల కొనసాగింపు అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని పేర్కొంది. తెలంగాణ సర్కార్ ప్రాధాన్య పథకాలకు పద్దు ప్రతిపాదనల్లో తగిన కేటాయింపులు చేయాలని ఆర్థికశాఖ వెల్లడించింది.

రెండు బైక్ లు ఢీ : వ్యక్తి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు..

చెల్లాచెదురైన వాహనాలు

అక్షర దర్బార్, మల్హర్ : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మ్యాదరబోయిన రాజయ్య (35) తన తల్లి దామరకుంటలోని ఆయుర్వేద ఆస్పత్రిలో అటెండర్ గా విధులు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఆమె అనారోగ్యానికి గురికాగా తల్లి వంతుకు రాజయ్య అటెండర్ గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం విధులు ముగించుకొని బైక్ పై దామెరకుంట నుండి విలాసాగర్ కు వస్తుండగా ఎదురుగా వస్తున్న మరో బైక్ ను ఢీకొట్టడంతో రాజయ్య కిందపడిపోగా, బైకు వెనకాలే వస్తున్న ట్రాక్టర్ అతడి పైనుంచి వెళ్లడంతో రాజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో మరో వ్యక్తి తీవ్రంగా గాయపడగా కాటారం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

నిరద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ అందజేసిన ఎస్పీ కిరణ్ ఖరే

ప్రణాళికతో చదివితే పక్కా విజయం

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నిరుద్యోగులు ప్రణాళికతో చదివితే పక్కాగా విజయం సాధించవచ్చని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సహకారంతో కాటారంలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే 60 మంది నిరుద్యోగ యువతకు ఎస్పీ కిరణ్ ఖరే స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పేదరికంతో పోటీ పరీక్షలకు దూరమవుతున్న అటవీ గ్రామాల నిరుద్యోగ అభ్యర్థులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని, భవిష్యత్తులో ఉత్తమ అధ్యాపకుల చేత శిక్షణ ఉంటుందని, యువత మంచి స్థాయికి చేరుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం పొందడం సులువు కాదని, గట్టిగా ప్రయత్నిస్తే, అసాధ్యం ఏమీ ఉండదని ఎస్పీ వివరించారు. కార్యక్రమంలో కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, ట్రెస్మా కాటారం అధ్యక్షులు శ్రీశైలం, కాటారం, మాహదేవ్ పూర్ సీఐలు నాగార్జున రావు, రాజేశ్వరరావు, కాటారం, కాళేశ్వరం, కొయ్యూరు, అడవి ముత్తారం, ఎస్సైలు అభినవ్, భవాని సేన్, నరేష్, మహేందర్, నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

జెండా ఊపి క్రీడలను ప్రారంభిస్తున్న ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు

ప్రెస్ క్లబ్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

హాజరైన ఎంపీ కావ్య, ఎమ్మెల్యే నాగరాజు

అక్షర దర్బార్, హనుమకొండ: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్-2024 పాౖరంభం సందర్భంగా నిర్వహించిన 3 కే రన్ కార్యక్రమం విజయవంతమైంది. ఉదయం 7 గంటలకు క్లబ్ ఆవరణ నుండి ఆర్ట్స్ కాలేజ్ వరకు నిర్వహించిన 3 కే రన్ ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, ట్రెజరర్ అమర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వర్ంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ నిత్యం కాలంతో పోటీపడుతూ పనిచేసే జర్నలిస్టులకు క్రీడలు ఒక ఆటవిడుపని అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టులను తమ ప్రభుత్వం అక్కున చేర్చుకుంటుందని అన్నారు. ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ తాను మేయర్ గా ఉన్నపుడు జర్నలిస్టుల సంక్షేమానికి శాయశక్తులా పనిచేశానని, జర్నలిస్టులు తమ ఆరోగ్యాల విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని కోరారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాగరాజు చొరవ తీసుకుని ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరగా, వారు అందుకు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారాపు సదయ్య, కోశాధికారి అమర్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, టీయూడబ్ల్యూజే (హెచ్143) వరంగల్ జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ కక్కెర్ల అనిల్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గొకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, బూర్ల నరేందర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ నెంబర్లు వీరగోని హరీష్, దొమ్మాటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, యండీ నయీంపాషా, కమటం వేణుగోపాల్, గుండెబోయిన దిలీప్, కందుకూరి సంజీవ్, నన్నపునేని భరత్, మంచాల రాజు, బాలవారి విజయ్, పలువురు జర్నలిస్టులు హాజరయ్యారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

నిషేధిత పొగాకు ఉత్పత్తులపై నజర్

- అమ్మకాలపై టాస్క్ ఫోర్స్ దాడి
- రూ.1.77 లక్షల ఉత్పత్తులు స్వాధీనం
- విక్రయాలపై ముందే 'అక్షర దర్బార్'లో వరస కథనాలు

అక్షర దర్బార్, హనుమకొండ:
నిషేధిత పొగాకు ఉత్పత్తులపై వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. గురువారం హనుమకొండలో కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి డబ్బాల వద్దగల గోవిందుల విష్ణు కిరాణంలో అక్రమంగా నిల్వ చేసిన రూ.1,77,920 విలువగల నిషేధిత పొగాకు ఉత్పత్తులను కేయూసీ పోలీసులతో కలిసి స్వాధీన పరుచుకున్నారు. హసన్ పర్తి మండలం సీతానాగారం గ్రామానికి చెందిన నిందితుడు విష్ణును విచారణ కోసం కేయూసీ పోలీసులకు అప్పగించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్న నిషేధిత పొగాకు ఉత్పత్తుల్లో అంబర్, బాబా బ్లాక్, జేకే బాక్స్, ఏ-1, డీఎస్ ఎస్-20, మహబాబా, స్వాగత్, డీఎన్ ఎస్-

పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

24, జేకే (3320) ప్యాకెట్లు ఉన్నాయి. పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు ఎస్.రవికుమార్, దయాకర్, ఎస్సై శరత్, టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ అశోక్ కానిస్టేబుల్స్ సురేష్, కె.సాంబరాజు, ఏ.సాంబరాజు, కేయూసీ పోలీస్ స్టేషన్ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ అభినందించారు. ప్రభుత్వం గత నెల 24 నుంచి ఏడాది పాటు నిషేధాన్ని అమల్లోకి తెచ్చినప్పటికీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు జోరుగా కొనసాగుతుండటం, స్థానిక గుట్కా డాన్ లు కొందరు పెద్ద మొత్తంలో హైదరాబాద్ సహా ఇతర నగరాల నుంచి ఈ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటుండటంపై ఈనెల 6, 7న 'అక్షర దర్బార్' పత్రికలో 'బ్యాన్ బిజినెస్', 'శివార్లలో డంప్ లు' శీర్షికన వరుసగా రెండు రోజులు కథనాలు ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు వరంగల్ మహానగరంలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై దాడులకు దిగడం విశేషం.

పోరాటం సమాప్తం

- ముగిసిన అమరావతి రైతుల సుదీర్ఘ దీక్ష
- శిబిరాల ఎత్తివేత

అక్షర దర్బార్, విజయవాడ : నవ్యాంధ్రకు అమరావతే ఏకైక రాజధానిగా ఉండాలని రైతులు చేస్తున్న ఉద్యమానికి శుభం కార్డు పడింది. 2019 డిసెంబర్ 17న అసెంబ్లీలో జగన్ చేసిన 3 రాజధానుల ప్రకటనతో మొదలైన పోరాటం ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడంతో ముగిసింది. రాజధాని గ్రామాల్లోని దీక్షా శిబిరాలను కూడా మూసివేస్తున్నట్లు రైతులు ప్రకటించారు. వైఎస్సార్సీపీ గ్రహణం వీడి తమకు మంచి రోజులు వచ్చాయని సంబురాలు చేసుకున్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏపీకి మూడు రాజధానులు అని ప్రకటన చేసినప్పటి నుంచీ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రాజధాని కోసం 2014లో 30 వేల ఎకరాలను ఇచ్చిన రైతులు ఒక్కసారిగా ఆందోళన చెందారు. అమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వెలగపూడి తదితర ప్రాంతాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఏకంగా 1631 రోజులు పాటు రైతులు దీక్షలు చేశారు. అయినా అమరావతి రైతుల దీక్షలను వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు.

ఊపిరి పీల్చుకున్న అమరావతి రైతులు

తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్సీపీ ఘోరమైన ఓటమిని చవి చూసింది. కూటమి భారీ మెజార్టీని సాధించి అధికారంలోకి వచ్చింది. ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీ ప్రకారం తాము అమరావతిని ఏకైక రాజధాని అనే నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించింది. ఇప్పుడు చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావటంతో అమరావతి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కు ఇక అమరావతి ఒక్కటే రాజధాని అంటూ ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయగానే.. వెలగపూడిలో ఇప్పటి వరకూ ఏర్పాటు చేసిన తమ దీక్షా శిబిరాలను తొలగిస్తున్నట్లు అమరావతి రైతులు ప్రకటించారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో అమరావతికి పూర్వ వైభవం వస్తుందన్న నమ్మకం తమకు ఉందంటూ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ముందుమాటలో బిగ్ మిస్టేక్..

- పేజీలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ విద్యాశాఖ మంత్రి సబిత పేర్లు
- పేరు మార్చకుండానే ముద్రణ ..
- పాఠ్యపుస్తకాలు వెనక్కితీసుకోవాలంటూ తెలంగాణ విద్యాశాఖ కీలక ఆదేశాలు
- రాష్ట్రవ్యాప్తంగా పుస్తకాల పంపిణీ నిలిపివేత

అక్షర దర్బార్, హైదరాబాద్: పాఠ్యపుస్తకాల పంపిణీలో గందరగోళం నెలకొంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పుస్తకాల పంపిణీ నిలిచిపోయింది. ఒకటి నుంచి పదో తరగతి వరకు టెక్స్ట్ బుక్స్ ను వాపస్ తీసుకోవాలని నిర్ణయించిన ప్రభుత్వం మళ్లీ వాటిని ఎప్పుడు పంపిణీ చేస్తుందన్న విషయమై స్పష్టతనివ్వలేదు. వివరాల్లోకి వెళ్తే... తెలంగాణ వ్యాప్తంగా జూన్ 12న స్కూళ్లు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ పాఠశాలల్లో తొలిరోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పెద్ద సంఖ్యలో పంపిణీ చేశారు. ఆయా జిల్లాల్లో అధికారులు, ఉపాధ్యాయులు 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు పాఠ్య పుస్తకాలతోపాటు వర్క్ బుక్‌లను కూడా పంపిణీ చేశారు. అయితే పాఠ్య పుస్తకాల పంపిణీలో కొత్త గందరగోళానికి తెరతీసింది. పుస్తకాల్లోని మొదటి పేజీలో ఉండే ముందుమాట మార్చుకుండానే విద్యాశాఖ పుస్తకాలను ముద్రించినట్లుగా రేవంత్ ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ముందుమాటలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేరు మార్చకుండానే ముంద్రించినట్లు తెలిసింది. ఆ విషయం కాస్త వివాదాస్పదం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా పుస్తకాల పంపిణీని నిలిపివేశారు. ఇప్పటి వరకు పంపిణీ చేసిన పుస్తకాలను కూడా వెంటనే వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆయా జిల్లాల డీఈవోలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో విద్యార్థులకు ఇప్పటికే పంపిణీ చేసిన పుస్తకాలను స్కూళ్లలో టీచర్లు వెనక్కి తీసుకుంటున్నారు.

సినీనటి హేమకు బెయిల్

అక్షర దర్బార్, హైదరాబాద్ : నటి హేమకు ఊరట లభించింది. కొద్ది రోజుల క్రితం హేమ బెంగళూరు రేవ్ పార్టీ కేసులో అరెస్టయిన సంగతి తెలిసిందే. అయితే బుధవారం స్థానిక కోర్టు హేమకు బెయిల్ మంజూరు చేసింది. ఆమె నుంచి డ్రగ్స్‌ను జప్తు చేసుకోలేదని, ఘటన జరిగిన పది రోజులకు వైద్య పరీక్షలు నిర్వహించారని హేమ తరఫు న్యాయవాది వాదించారు. డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు సాక్ష్యాలు అందించలేదన్నారు. ఆమె పార్టీలో పాల్గొన్నట్లు చూపే ఆధారాలను బెంగళూరు నేర నియంత్రణ దళం (సీసీబీ) న్యాయవాది కోర్టుకు అందజేశారు. ప్రభుత్వం తరపు న్యాయవాది మాత్రం హేమ రేవ్ పార్టీలో పాల్గొన్నట్లు వాదించారు. అంతేకాకుండా మరికొంతమంది టాలీవుడ్ ప్రముఖులను ఈ పార్టీకి తరలించే ప్రయత్నం చేసినట్లు వాదించారు. విచారణకు హాజరు కావాలని నోటీసులు కూడా పంపించినట్లు గుర్తు చేశారు. అయినప్పటికీ అనారోగ్య కారణాలతో హేమ విచారణకు హాజరు కాలేదన్నారు. అందుకే పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు ఆమె బెయిల్ మంజూరు చేసింది.

నీట్ కౌన్సిలింగ్ కు స్టే నిరాకరణ

స్పష్టంచేసిన సుప్రీం కోర్టు

అక్షర దర్బార్, ఢిల్లీ : నీట్ 2024 కౌన్సెలింగ్‌పై స్టే ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. దీంతో కౌన్సిలింగ్‌పై స్టే ఇవ్వడానికి అత్యున్నత ధర్మాసనం నిరాకరించింది. ఎన్టీఏతో పాటు కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలంటూ ఆదేశాలు ఇచ్చింది. కాగా, గ్రేస్ మార్కులు పొందిన 1563 మంది నీట్-యూజీ 2024 అభ్యర్థుల స్కోర్ కార్డులను క్యాన్సిల్ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెల్లడించింది. అలాగే, ఇప్పటికే నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై కమిటీ కూడా వేసినట్లు మోడీ సర్కార్ చెప్పుకొచ్చింది. 1560 మంది అభ్యర్థుల ర్యాంకులపై అనుమానాలు ఉన్నాయి.. కాగా, అభ్యర్థుల ర్యాంకులను నిలిపివేశామని ఎన్టీఏ కోర్టుకు తెలిపింది. విద్యార్థులకు తిరిగి పరీక్షలు పెట్టే ఆలోచనలో ఉన్నామన్న ఎన్టీఏ పేర్కొనింది. దీంతో గ్రేస్ మార్కులు ఇవ్వడంపై అభ్యర్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

తీన్మార్ మల్లన్న అనే నేను..

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా చింతపండు నవీన్ ప్రమాణ స్వీకారం
- పట్టభద్రులందరికీ అండగా ఉంటానని హామీ
- సీఎం, మంత్రులు, పార్టీ నాయకులకు ధన్యవాదాలు
- స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా నవీన్ కుమార్ రెడ్డి ప్రమాణం

ప్రమాణ స్వీకారం చేస్తున్న తీన్మార్ మల్లన్న

అక్షర దర్బార్, హైదరాబాద్: ఇటీవల ఎమ్మెల్సీలుగా గెలుపొందిన తీన్మార్ మల్లన్న, నవీన్ రెడ్డిలు శాసనమండలిలో ప్రమాణస్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారిద్దరితో గురువారం ప్రమాణం చేయించారు. ఇటీవల జరిగిన మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ బైపోల్‌లో బీఆర్ఎస్ తరఫున నవీన్ రెడ్డి విజయం సాధించారు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలుపొందిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా.. తన గెలుపు కోసం సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు, పార్టీ నాయకులకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీగా తన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తానని, పట్టభద్రులకు అండగా ఉంటానని అన్నారు. అదే విధంగా మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ మాట్లాడుతూ.. తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అమరవీరులకు తన విజయాన్ని అంకితం చేస్తున్నానని వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన స్థానిక సంస్థల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో తనను గెలిపించి పాలమూరు కేసీఆర్ అడ్డా అని ప్రజలు మరోమారు నిరూపించారన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు యశస్విని, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం
13.06.2024
05

స.హ. చట్టం అమలుపై ప్రభుత్వం నిర్లక్ష్యం

ఇప్పటికీ కమిషనర్ల నియామకం లేదు

యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆరోపణ

అక్షర దర్బార్, వరంగల్: అవినీతి నిర్మూలన, జవాబుదారీ తనం కోసం ఏర్పడిన సమాచారహక్కు చట్టంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారానికి సీఎంవో, చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి స్పందన లేదన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు ఆర్టీఐ కింద దరఖాస్తు చేస్తే పట్టింపులేనట్లు గానే వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని మంత్రులు ఎంత మంది విదేశీ పర్యటనకు వెళ్లారు? వెళ్లిన వారు ఏ పని మీద వెళ్లారు, వాటి ఖర్చుల వివరాలు అడిగినా సమాధానం లేదన్నారు. రాష్ట్రంలోని పలు అంశాలపై ఇప్పటికీ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసినా సమాచారం రావడం లేదన్నారు. సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై అప్పీలు చేయడానికి కూడా రాష్ట్రంలో ఆర్టీఐ కమిషనర్లు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి నిర్మూలన, జవాబుదారీతనమని చెబుతున్న ప్రభుత్వం తక్షణమే ఆర్టీఐ కమిషనర్ల నియామకాలను చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

గనిలో గాలి అందక కార్మికుడికి అస్వస్థత

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూగర్భ గనిలో గాలి అందక సింగరేణి కార్మికుడు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటన భూపాలపల్లి ఏరియా కేటీకే 6వ భూగర్భ గనిలో చోటు చేసుకుంది. గని కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి ఏరియా కేటీకే 6వ భూగర్భ గనిలో 15 1/2 లేవల్ త్రీలో బుధవారం మొదటి షిఫ్టులో ఆరుగురు గని కార్మికులు విధులు ముగించుకొని గని పైకి వస్తున్న క్రమంలో ఓం అనే జనరల్ మజ్దూర్ కార్మికుడు తీవ్ర అస్వస్థకు గురై మాన్ రైడింగ్ పైనుండి పడిపోయాడు. తోటి కార్మికులు సదరు కార్మికుడిని అంబులెన్స్ లో భూపాలపల్లి ఏరియా సింగరేణి ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతున్నాడు. కాగా, త్రీ సీంలో గాలి సరిగా రావడం లేదని గత పది రోజులుగా అక్కడ పనిచేస్తున్న కార్మికులు అధికారులకు, గని గుర్తింపు, ఏరియా ప్రాతినిధ్య కార్మిక సంఘాల నేతలకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సింగరేణి ఉన్నతాధికారులు స్పందించి పని స్థలాల్లో సరిపోను గాలి అందించాలని కార్మికులు కోరుతున్నారు.

ఎంపీ కడియం కావ్యను గజమాలతో సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

'స్థానికం'లో కాంగ్రెస్ ను గెలిపించాలి

అభినందన సభలో వరంగల్ ఎంపీ కడియం కావ్య

అక్షర దర్బార్, పరకాల : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య పిలుపునిచ్చారు. గురువారం పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ లో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన కడియం కావ్యకు అభినందన సభ జరిగింది. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్యను పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మీ ఇంటి బిడ్డగా భావించి తనను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి

అక్షర దర్బార్, మేడ్చల్/కాప్రా/జవహర్ నగర్ : ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని, 1–19 ఏళ్ల వయస్సు పిల్లలందరూ నులిపురుగుల మాత్రలు తప్పకుండా వేసుకోవాలని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి సూచించారు. గురువారం జవహర్ నగర్ కార్పొరేషన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుష్మ ఆధ్వర్యంలో మెడికల్ లెవల్ టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నులిపురుగుల మాత్రలు చిన్నారుల శారీరక ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతాయని, నట్టల నివారణ రహిత సమాజానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్వో ప్రభాకర్ యాదవ్, సందీప్, ఆరోగ్య విస్తరణ అధికారి షౌకత్ అలీ, విద్యాశాఖ, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి

గుడుంబా స్థావరాలపై దాడి..

200 లీటర్ల చక్కెర పానకం ధ్వంసం

అక్షర దర్బార్, పరకాల : మండలంలోని కామారెడ్డిపల్లి గ్రామ శివారులో పోలీసులు దాడులు నిర్వహించి ఐదు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, రెండు వందల లీటర్లు చక్కెర పానకాన్ని ధ్వంసం చేసి అల్లె రాజు తండ్రి శ్రీను అలియాబాద్ గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసి పరకాల తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ దాడుల్లో సీఐ పి. తాతాజీ, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ చారి, కానిస్టేబుల్ ప్రశాంత్, వరుణ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

చక్కెర పానకాన్ని ధ్వంసం చేస్తున్న పోలీసులు

రామోజీరావుకు ఘన నివాళి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : రామోజీ గ్రూప్ చైర్మన్ రామోజీరావుకు గురువారం మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరనిలోటు అని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తుడిచర్ల దుర్గయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ బన్సోడా రాణి బాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎస్ఐవో జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సమ్మయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ గుడిని ఢీ కొట్టిన టిప్పర్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి(353)పై ఉన్న మైసమ్మ గుడిని బుధవారం రాత్రి ఓ బొగ్గు టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆలయం పూర్తిగా కూలిపోయింది. డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. మద్యం మత్తులో అతివేగంగా వాహనాన్ని నడపడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు. గాయపడిన డ్రైవర్ ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

నేలమట్టమైన ఆలయం

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై నిగ్గు తేల్చాలి

ప్రాజెక్టును సందర్శించిన ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ బృందం

అక్షర దర్బార్, నర్సంపేట: కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై నిగ్గు తేల్చాలని అఖిల భారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు వసుకుల మట్టయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఏఐకేఎఫ్ నేతృత్వంలోని రైతు సంఘం బృందం కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ తో 240 టీఎంసీల సామర్థ్యంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తి చేశామని గొప్పలు చెప్పుకున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరణలో అందుకు విరుద్ధంగా నాసిరకం పనులతో తప్పుడు డిజైన్లతో కాంట్రాక్టర్లతో కుమ్మక్కై వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐఎడబ్ల్యు ఎఫ్ రాష్ట్ర బాధ్యులు గోనె కుమార స్వామి, రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి గుండెబోయిన చంద్రయ్య రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, మహమ్మద్ ఇస్మాయిల్, సింగతి మల్లికార్జున్, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వసుకుల సైదక్క, యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రవి, వస్కుల భరత్, బీఎల్ఎఫ్ బాధ్యులు అయితం నాగేష్, కార్మిక నాయకులు అప్పనపురి నర్సయ్య, మాలి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగులో టెక్నాలజీని అనుసరించాలి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

కెనడాలో వ్యవసాయ పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

అక్షర దర్బార్, నర్సంపేట : పంటల సాగులో ఆధునిక టెక్నాలజీని అనుసరిస్తేనే అధిక దిగుబడులను పొందవచ్చని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఇటీవల అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో అమెరికాలో జరిగే ఆట మహాసభలకు హాజరైన అనంతరం అక్కడి నుండి విదేశీ పర్యటనలో భాగంగా గురువారం కెనడా చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ ప్రవాస భారతీయులతో మాట్లాడారు. కెనడాలో రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ పంటలను పరిశీలించారు. ఆధునాతన వ్యవసాయ పద్ధతులపై అడిగి తెలుసుకున్నారు.